# ఉపాధ్యాయ మిత్రులకు విన్నపం

## (ఉన్నత పాఠశాలలు)

'ఎంత సాంకేతిక అభివృద్ధి జరిగినా విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుడే కీలకం'. సహజ అభ్యసన వాతావరణాన్ని కల్పించడానికి, పిల్లలు రోజు బడికి వచ్చేందుకు, బడి అంటే ఉత్సాహం, ఆకర్షణ ఏర్పడటానికి మీరు చేసే అనేక ప్రయత్నాలకు ఈ పోటీలు తోడ్పడతాయని మా నమ్మకం. పోటీలలోని ప్రతి అంశానికి సంబంధించి విద్యార్థులలో మీరు కలిగించే అవగాహన, ప్రేరణలే ఈ కార్యక్రమ విజయానికి పునాది. పోటీలకు ముందు పది రోజులు పిల్లలు వాటి కోసం ఎంత బాగా సిద్ధమయ్యారనేదే 'క్రియ' యొక్క నిజమైన విజయం.

ఉదయం పాఠశాల అసెంబ్లీతో 'పిల్లల పండుగ' కార్యక్రమం మొదలవుతుంది. ప్రతి తరగతికి జడ్జీలుగా మీచే ఆహ్వానింపబడిన ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు, మిత్రులు లేదా క్రియ వాలంటీర్లు వ్యవహరిస్తారు. పాఠశాల ఉపాధ్యాయులు వారి వారి తరగతులలో పిల్లలు క్రమశిక్షణతో ఉండేట్లు చూస్తూ అవసరం మేరకు జడ్జీలకు సహకరించవలెను. వ్రాత పరీక్ష అయిన తరువాత పేపర్లను కరక్షన్ చేయుటలో సహకరించవలెను. సాంస్కృతిక అంశములు మినహా మిగిలిన పోటీలన్నీ ఉదయం పూట పూర్తవుతాయి. సాంస్కృతిక అంశములు మధ్యాహ్న భోజనం తదుపరి వరండాలో గాని పెద్ద గదిలో గాని అన్ని తరగతుల పిల్లలు చూసేందుకు వీలుగా నిర్వహించుట జరుగును. వేదికపై ప్రదర్శించు ఏ అంశమందయినా కొద్దిపాటి అసభ్యత అనిపించినా ఆ అంశము ఆపివేయబడును. ఇదే వేదికపై బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. బహుమతులు ఇచ్చేందుకు ఎవరైనా అతిధులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆహ్వానించవచ్చు. సాంస్కృతిక కార్యక్రమం మరియు బహుమతి ప్రధానం చూచుటకు విద్యార్థుల తల్లితండ్రులను కూడా ఆహ్వానించవచ్చు. అవకాశం ఉన్నచో ఈ కార్యక్రమం కొరకు మైకు ఏర్పాటు చేసుకొనిన ఉపయోగకరంగా ఉంటుంది.

**బహుమతులు :**

**సాంస్కృతిక అంశములకు మినహా మిగిలిన అన్నింటికి తరగతి వారి ప్రతి అంశమునందు మొదటి, రెండవ బహుమతులు ఉంటాయి. ఏవేని అంశములలో ఎక్కువమంది విద్యార్థులు మంచి ప్రమాణాలను ప్రదర్శించినప్పుడు ప్రోత్సాహ బహుమతులు కూడా ఇవ్వబడును. ప్రతి తరగతి నుండి ప్రతి అంశంలో అందరు విద్యార్థులు పాల్గొనేటట్లు చూడాలి. కంప్యూటర్ నైపుణ్యాలు, చిత్రలేఖనం మొదలగు అంశాలలో తక్కువ మంది పాల్గొన్నచో తరగతివారీ బదులు 6,7 తరగతులను జూనియర్ విభాగాముగాను, 8,9 మరియు 10 తరగతులను సీనియర్ విభాగాముగాను పరిగణించబడును. ఆటలలో టీం ఈవెంట్లయందు ఫైనల్స్ గెలిచిన జట్టులోని పిల్లలకు (ఎక్స్ట్రా ప్లేయర్లు కాకుండా) మాత్రమే బహుమతులు ఉండును. సాంస్కృతిక అంశములలో అన్ని తరగతులను ఒకే గ్రూపుగా భావించి, వ్యక్తిగత మరియు గ్రూపు ప్రదర్శనలలో చక్కటి ప్రదర్శనలకు బహుమతులు ఇవ్వబడును.**

**వివిధ అంశములకు సంభందించి :**

1. **ఇంగ్లీష్/హిందీ : ఈ భాషలలో నూటికి తొంభై మార్కులు పొందిన విద్యార్థి కూడా ఆ భాషలో మాట్లాడలేక పోవచ్చు, కారణం వారికి మాట్లాడే అవసరం, అవకాశం లేకపోవడం. డైలాగులు వ్రాసి ఇచ్చి లేదా అచ్చు పుస్తకాలలో ఉన్న నాటికల డైలాగులు**

బట్టీ పట్టించే పని చేయవద్దు. పిల్లలనే వారి సొంత సంఘటనలు, సందర్భాలను బట్టి రోల్ ప్లే కు తయారవమని చెప్పవచ్చు, కొన్ని ఆంగ్ల/హిందీ పదాలు వారికి రాకపోతే సహాయం చేయవచ్చు.

2. ప్రాధమిక ప్రక్రియలను క్రింది తరగతులలో సరిగా నేర్చుకోని కారణంగా గణితంలో అనేక మంది పిల్లలు ప్రస్తుత తరగతిలో ఇబ్బంది పడుతున్నారు. ఒక్కసారి పిల్లల దృష్టిని వాటిపై మరల్చేందుకే ఈ అంశం. ప్రాక్టీసుకోసం ఇస్తున్న ప్రశ్నా పత్రం పిల్లలతో చేయించి, వీటిని సరిగా చేయలేకపోయిన పిల్లలకు మరిన్ని మాదిరి ప్రశ్నలు ఇచ్చి అభ్యాసం చేయించడం ద్వారా నేర్పించాలి. వీటిని సి, డి గ్రేడు పిల్లలకు నేర్పేందుకు ఎ గ్రేడు పిల్లలను సహాయపడమనచ్చు. ఈ పోటీలో పిల్లలు అందరు తప్పనిసరిగా పాల్గొనాలి కావున పోటిల రోజున పిల్లలను పెన్ తెచ్చుకోమని చెప్పాలి.

3. & 4 - నమూనాలు మరియు మ్యాప్ తయారిలో ప్రధాన సమస్య పిల్లల బదులు ఇంట్లో పెద్దవారు వాటిని తయారు చేయుట, దీన్ని నిరోధించాలి. పెద్దవారి సలహాలు, సూచనలు తీసుకొనవచ్చు.

5. గ్రంధాలయంలోని పుస్తకాలు పిల్లలు ఇంటికి తీసుకెళ్ళే ఆవకాశం మీ బడిలో ఇప్పటికే ఉంటే అభినందనలు. లేకపోతే పుస్తకాలను పిల్లలు ఇంటికి తీసుకెళ్ళి చదువుకునే ఆవకాశం ఇవ్వాలి. ఒక పుస్తకం చదివినంత మాత్రాన ఆ పుస్తకం గురించి చక్కగా మాట్లాడలేకపోవచ్చు. కావున ఎలా మాట్లాడాలనే విషయం పై మెళకువలు నేర్పించి ఈ పోటిలో పాల్గొనేటట్లు చేయాలి.

6. సైన్స్ ప్రయోగాలు చేయుటకు బడిలో ఉన్న అన్ని పరికరాలు ఉపయోగింపచేయాలి మరియు పరిసరాలలో లభించు ప్రత్యామ్నాయ పరికరాలను కూడా వినియోగించవచ్చు. ఒక ప్రయోగం ఒకరు మాత్రమే చేయాలి, ఇద్దరు ముగ్గురు కలిసి ఒక ప్రయోగం చేయుట అనుమతింపబడదు.

7. పాటలు పాడటం, ఆంగ్లములో మాట్లాడటం, గ్రంధాలయ పుస్తకం గురించి మాట్లాడటం మొదలగు అంశాలలో పిల్లలు స్పష్టంగా తరగతి అంతటికి వినిపించేటట్లు మాట్లాడాలి.

8. ఆటలు ఒకటి లేదా రెండు రోజుల ముందు నిర్వహించుకొని ఫలితాలు నమోదుచేసి ఉంచాలి.

9. చిత్రలేఖనం కూడా ఒకటి రెండు రోజుల ముందు నిర్వహించి, వేసిన చిత్రాలను తరగతి వారి వేరు చేసి ఉంచాలి, ప్రతి చిత్రం మీద విద్యార్ధి పేరు, రోల్ నెంబరు, తరగతి వ్రాయించాలి. పోటిల రోజు చిత్రలేఖనం పరిచయం ఉన్న జడ్జి ఎవరైనా ఆ చిత్రాల నుండి మొదటి రెండవ బహుమతులు ప్రకటిస్తారు.

10. కంప్యూటర్ నైపుణ్యాలకు సంబంధించి పరీక్షలను వారం ముందు నుండే తరగతి వారి నిర్వహించుకుని ఆ ఫైల్స్ ను ఆ విద్యార్ధి పేరుతో తరగతి వారి ఫోల్డర్స్ లో సేవ్ చేసి ఉంచాలి.

11. 'పాటలు పాడుట' ను ఒక అంశంగా నిర్వహించి ఉన్నాము కావున సాంస్కృతిక అంశముల వేదిక పై పాటలు పాడుట ఉండదు.

కొన్ని పాఠశాలలో మేము గమనించిన దాన్ని బట్టి సి, డి, గ్రేడ్ విద్యార్ధులు ఆటలు, పాటలు, చిత్రలేఖనం వంటి అంశాలలోనే కాకుండా సైన్స్ ప్రయోగాలు, కథలు చెప్పడం మొదలగు అంశాలలో కూడా చక్కటి ప్రదర్శన చూపగలరు. కావున సి, డి గ్రేడ్ విద్యార్ధులు ఎక్కువమంది ఎక్కువ అంశాలలో పాల్గొనేటట్లు ప్రోత్సహించాలి.

ఈ కార్యక్రమం పిల్లలపై భారాన్ని పెంచేది కాకుండా, స్వేచ్ఛా వాతావరణంలో పిల్లల పండుగలా జరగాలని ఆకాంక్షిస్తూ...

ఇతర వివరములకు : ఎస్.ఎస్.ఆర్. జగన్నాధరావు, కార్యదర్శి, క్రియ – 98853 53033